epaper.manachourasta.com

# మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 02 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం, 28 నవంబర్ 2025 | పేజీలు : 04

## ఎల్లమ్మ సినిమా చేయడం లేదు
- స్పష్టం చేసిన కీర్తి సురేశ్

4 లో





బీఆర్ఎస్ అభ్యర్థులను
## గెలిపించాలి
- మాజీ మంత్రి దయాకర్ రావు


2 లో

# నేను నీలా.. అయ్య పేరుతో రాజకీయం చేస్తలేను..
## కేటీఆర్‌పై కడియం ఫైర్

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** 'నేను నీలా అయ్య పేరు.. కుటుంబం పేరు చెప్పుకుని రాజకీయాలు చేడయం లేదు.. నేను సొంతంగా ఎదిగిన లీడర్ ని..' అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కేటీఆర్‌పై ఫైర్ అయ్యారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ పై ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేటీఆర్ సభ్యత సంస్కారం మరిచి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను కేటీఆర్ లాగా అయ్య పేరు చెప్పుకొని, కుటుంబం పేరు చెప్పుకొని రాజకీయాలు చేయడం లేదని .. తాను స్వంతంగా ఎదిగిన నాయకున్ని అని స్పష్టం చేశారు. కేసీఆర్ లేకపోతే కేటీఆర్ ఎక్కడ ఉండే వాడో అయన ఊహకే వదిలేస్తున్నాని అన్నాడు. కడియం శ్రీహరి 100శాతం దమ్మున్న నాయకుడని అన్నారు. నీతి, విలువల గురించి మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్ కు లేదని తెలిపారు. కేసీఆర్ లేని రోజు బీఆర్ఎస్ పార్టీ ముక్కలు, చెక్కలు అవుతుందని అన్నారు. కేటీఆర్ నాయకత్వం నచ్చకనే హరీష్ రావు దూరంగా ఉంటున్నాడని అన్నారు. హరీష్ రావు కేసీఆర్ ఉన్నాడు కాబట్టే ఆగుతున్నాడని, కేసీఆర్ తర్వాత ఆయన దారి అయన చూసుకుంటాడని తెలిపారు. కేసీఆర్ ఉన్నంత వరకే బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఆ తర్వాత ముక్కలు చెక్కలు అవుతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


3 లో

## నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

# బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

■ **మాజీ మంత్రి దయాకర్ రావు**



**వర్ధన్నపేట, మన చౌరాస్తా :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వర్ధన్నపేట బీఆర్ ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలోవర్ధన్నపేట మండలంలోని గ్రామ ఇంచార్జీలు నాయకుల, వారిగా సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారు. కాంగ్రెస్ నుండి బీ ఆర్ ఎస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ట కాలంలో మనవెంబడి ఉన్నవారే మన వారని, సర్వేలన్నీ మన వైపే ఉన్నాయని తెలిపారు.ఈ మండలంలో ప్రతి ఒక్క కార్యకర్తని కలుపుకొని పోయి పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండలంలోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, తాజా, మాజీ ముఖ్య నాయకులు, గ్రామ ఇంచార్జీలు, మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యూత్, సోషల్ మీడియా నాయకుల పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం

**జనగామ, మన చౌరాస్తా :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేశారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను సహాయక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి జనరల్ అబ్జర్వర్ నిఖిల ప్రారంభించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మీడియా సెంటర్ ను, సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అబ్జర్వర్ కి తెలిపారు. డిపిఆర్ ఓ పల్లవి, ఈడీఎం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు చెన్నూర్ క్రీడాకారులు





**పాలకుర్తి, మన చౌరాస్తా :** జనగామ జిల్లాలోని ప్రెస్టన్ హైస్కూల్‌లోఈ నెల 2న జరిగిన జనగామ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ సాఫ్ట్ బాల్ సెలక్షన్ ట్రయల్స్ లో పాలకుర్తి మండలంలోని చెన్నూర్ గ్రామానికి చెందిన బాలబోయిన సందీప్, రావుల కుమారస్వామి పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ ఎంపిక పోటీలలో దాదాపుగా 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపిక అయినా క్రీడాకారులు ఈ నెల 28, 29, 30 తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలోని ఇచోడ్ లో జరిగే 12వ తెలంగాణా రాష్ట్ర స్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొననున్నారు. వారిని చెన్నూర్ గ్రామ పెద్దలు, సీనియర్ క్రీడాకారులు సందీప్, కుమారస్వామి లను అభినందించారు.

## కాంగ్రెస్‌లో చేరిన వారికి సముచిత స్థానం

■ **టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి**



**తొర్రూరు, మన చౌరాస్తా :** రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించటం ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పనిచేయాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రూరు మండలం చెర్లపాలెంలో బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ సట్ల నాగలక్ష్మి, మాజీ ఎంపిటీసీ ధర్మారావు కిరణ్, సుమారు వంద మంది కార్యకర్తలు, ముఖ్య నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తొర్రూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చెర్లపాలెం గ్రామ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని అన్నారు. అభివృద్ధి, పారదర్శకత, ప్రజల అన్నారుసమస్యలపై వెంటనే స్పందించే నాయకత్వం అవసరం అనే భావన బలపడుతోందని,అలాంటి సమయంలో మాజీ సర్పంచ్ నాగలక్ష్మి , మాజీ ఎంపీటీసీ ధర్మారావు కిరణ్ వంటి అనుభవజ్ఞులు కాంగ్రెస్ పార్టీలో చేరడం మా పార్టీకి చాలా శక్తినిచ్చే అంశం అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోకి అన్నారు వచ్చిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం, గౌరవం కల్పిస్తామని అన్నారు. పార్టీ బలపడేందుకు, గ్రామ అభివృద్ధి కోసం అందరం కలిసి కట్టుగా పనిచేయాలని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.ఈ భారీ చేరికలతో చెర్లపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలం గణనీయంగా పెరిగిందని తెలిపారు.

## ప్రజలు ఆశీర్వదిస్తే సేవ చేస్తా

■ **నూకల కల్పన రాజిరెడ్డి**



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చనపేట మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో సర్పంచ్ రిజర్వేషన్ పరంగా జనరల్ మహిళా రావడంతో 2005 తెలంగాణ ఉద్యమం పాల్గొంటూ బీఆర్ఎస్ పార్టీలో చురుగ్గా పాల్గొంటున్న నూకల కల్పన రాజిరెడ్డి ఈసారి తమకు గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే గ్రామానికి సేవ చేసుకుంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రజా ప్రభుత్వం విఫలమయిందని, రైతులకు రుణమాఫీ కాక రైతులు ఇబ్బందికి గురవుతున్నారని పేర్కొన్నారు. 2005 తెలంగాణ ఉద్యమం ప్రారంభం నుంచే ప్రజల హక్కుల కోసం ముందుండి పోరాడుతూ, గ్రామ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నానని బి ఆర్ ఎస్ అభ్యర్థి నూకల కల్పన రాజిరెడ్డి తెలిపారు. లక్ష్మాపురం గ్రామ ప్రజలు తనను ఆశీర్వదిస్తే గ్రామానికి మరింత సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆమె స్పష్టం చేశారు. గ్రామ ప్రజల ఆశీర్వాదాలు లభిస్తే లక్ష్మాపురాన్ని బచ్చన్నపేట మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని నూకల కల్పన రాజిరెడ్డి హామీ ఇచ్చారు.

## రోడ్డు పనులు పూర్తి చేయించండి..



**ధూల్మిట్ట, మన చౌరాస్తా :** జనగామ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసిన ధూల్మిట్టా మండలం బెక్కల్ గ్రామం శివాలి తండా ప్రజలు కలిశారు. కంకర రోడ్డు పైన నడవలేక అవస్థలకు గురవుతున్నామని, రోడ్డు పనులు పూర్తి చేయించాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన రామవరం నుంచి కొండాపూర్ వరకు సుమారు నాలుగు కి. మీ బీటీ రోడ్డు , వయా శివాలి తండా ఇప్పటికి 2 సంవత్సరాలు గడిచిన పూర్తి కావడం లేదన్నారు. గ్రామస్తుల వినతితో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అధికారులతో మాట్లాడి ఆ రోడ్డును త్వరగా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ మాజీ డైరెక్టర్ నల్లగొప్పుల రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ్చలీ రాములు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కడియంను కలిసిన ధన్వంతి

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** స్టేషన్‌ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన లకావత్ ధన్వంతికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో అన్ని వర్గాల నాయకులను కలుపుకొని పోవాలని తెలిపారు. జిల్లాలో పార్టీ పటిష్టానికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అనంతరం లింగాలఘణపురం మండలం జీడికల్ గ్రామం నుంచి మాజీ వైస్ ఎంపీపీ కొండబోయిన కిరణ్ కుమార్, కొండబోయిన కేకే రాములు, నర్సిరెడ్డి తోపాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

■ **జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**ఎల్కతుర్తి, మన చౌరాస్తా :** గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణను ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలంటూ హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. గురువారం ఎల్కతుర్తి, దామెర, గోపాలపూర్ క్లస్టర్లలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల్లో ఎలక్షన్ నోటీసులు, ఓటర్ల జాబితాలు, హెల్ప్‌డెస్క్ వంటి ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అనే దానిపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, అధికారులు ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అభ్యర్థులు సమర్పించే నామినేషన్లను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. జిల్లాలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లను ఈ నెల 27, 28, 29 తేదీల్లో స్వీకరిస్తారు. 29వ తేదీ చివరి గడువు కాగా, 30న స్క్రూటినీ, డిసెంబర్ 3న ఉపసంహరణ ఉంటుంది. డిసెంబర్ 11న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరుగుతుంది. జిల్లాలో మొత్తం 210 గ్రామపంచాయతీల్లో 1986 వార్డు స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతగా భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో ఎన్నికలు జరుగనున్నాయని కలెక్టర్ తెలిపారు. 52 గ్రామపంచాయతీలను సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించి అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రభుత్వ, ప్రైవేటు భవనాలపై అనుమతి లేకుండా పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయరాదని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఆత్మారాం, జడ్పీ సీఈవో రవి, తహసిల్దార్ ప్రసాద్‌రావు, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి కాంటాకు లాకింగ్ తప్పనిసరి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** జిల్లాలోని అన్ని రేషన్ షాపుల ఎలక్ట్రానిక్ కాంటాలకు లాకింగ్ తప్పనిసరిగా చేయాలని తూనికలు, కొలతల శాఖ ఇన్స్పెక్టర్ విశ్వేశ్వరరావు ఆదేశించారు. గురువారం నాడు భీమదేవరపల్లి మండల పరిధిలోని రేషన్ దుకాణాలను సందర్శించిన లీగల్ మెట్రాలజీ అధికారులు ఎలక్ట్రానిక్ కాంటాలకు లాకింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత ఉండేందుకు లాకింగ్ విధానం అమలు తప్పనిసరి అని అన్నారు. వినియోగదారులకు న్యాయం జరిగే విధంగా కొలతలు, తూనికలు సరిగా ఉండాలని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన దుకాణ యజమానులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ మహమ్మద్ ఇస్మాయిల్, సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు రవళి



**హుస్నాబాద్, మన చౌరాస్తా :** హుస్నాబాద్ పట్టణానికి చెందిన పచ్చిమట్ల శ్రీనివాస్ కూతురు పచ్చిమట్ల రవళి రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలో మూడవ స్థానంలో నిలిచి, జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు రవళిని అభినందించారు. వచ్చే నెలలో జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలు ఒడిసా రాష్ట్రంలో జరుగుతున్న సందర్భంగా అక్కడికి వెళ్లాడానికి రవాణా ఖర్చులకు డబ్బులు అవసరమౌతాయని బీజేపీ నాయకులకు తెలుపుగా, రవాణా ఖర్చులకు, సహాయం చేయడం జరిగింది. రవళిని అభినందించి, శాలువాతో సత్కారించి, జాతీయ స్థాయిలో గెలుపొంది, హుస్నాబాద్ ప్రాంతానికి గోప్ప పేరు, కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారీ, బీజేపీ సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, వార్డు ప్రజలు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా..

■ **నక్కవానిగూడెం కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలయ్య**



**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చనపేట మండలం లో నక్క వాని గూడెం, సదాశివ పేట ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని నక్కవానిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోడపట్ల ఐలయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నక్కవానిగూడెం బీసీ జనరల్ రిజర్వేషన్ రావడంతో సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం వచ్చినందున పోటీ చేయడానికి బరిలో ఉంటున్నానని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తానని, నిత్యం గ్రామంలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే అవకాశం తనకు ఓటు వేసి ప్రజలు గెలిపించాలని వేడుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల సంక్షేమం కోరే ఏకైక పార్టీ అని ప్రజల మద్దతు ఎన్నికల్లో గెలిచి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని తెలియజేశారు.



## ముగిసిన రుద్రహోమం

**బోథ్, మన చౌరాస్తా :** సుబ్రమణ్య షష్టిని పురస్కరించుకుని బోథ్ ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న పుట్ట అభయాంజనేయ స్వామి, సహిత శివఆలయంలో రెండురోజులుగా కొనసాగుతున్న రుద్ర అభిశేక పూర్వక హోమం గురువారం తో ఘనంగా ముగిసింది. మొదటి రోజు పుణ్యహ వాచనం గణపతి పూజలతో పాటు అభయాంజనేయ స్వామి ఆహ్వానిత దేవతల ఆరాధనలతో పాటు స్వామి వారికి పంచామృత అభిషేకం హోమ కార్యక్రమాలు నిర్వహించగా గురువారం పూర్ణాహుతి తో కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా యాగ నిర్వాహకులు నమలికొండ సంతోష్ కుమార్ శర్మ మాట్లాడుతూ స్థల మహత్యం ఉండటంవల్లే దాతలను స్వామి వారే వెతుక్కొని స్వయంగా వెలిసినట్లయిందన్నారు. అతి తక్కువ కాలంలోనే ఆలయం భక్తులతో కిటకిట లాడటం ఆనందంగా ఉందన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తాం

### ఐటీడీఏ ఏటీడబ్ల్యూవో శాంతన్ రెడ్డి



**బోథ్, మనచౌరాస్తా :** బోథ్ మండల కేంద్రంలోని ఎస్టి హాస్టల్ ను గురువారం ఐటీడీఏ ఏటీడబ్ల్యూవో సు శాంతన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల హాస్టల్ ఆహారంలో కొందరు విద్యార్థులు తినే సమయంలో అన్నంలో పురుగులు వస్తున్నాయని ఆరోపిస్తూ విషయాన్ని బయట వ్యక్తులకు తెలిపారు. దీంతో వారు విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై దృష్టి సారించిన అధికారులు ఏటి డబ్ల్యు ఓ హాస్టల్లో తనిఖీ లు చేపట్టారు. ముఖ్యంగా ఆహార పదార్థాలను, వంట గదిని పరిశీలించి పలు సూచనలు చేశారు. అంతేకాకుండా అక్కడ విద్యార్థులను పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇదే విషయమై మన చౌరస్తా ప్రతినిధి విషయంపై అధికారిని వివరణ కోరగా ఇటీవల కొందరి విద్యార్థులకు అన్నంలో పురుగులు వచ్చాయని విషయాన్ని ఆరోపించారనీ, విద్యార్థుల అభిప్రాయాలను ఐటిడిఏ పిఓ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. అవసరమైతే ఆకస్మిక తనిఖీలు భవిష్యత్తులో చేపట్టి విద్యార్థుల ఆరోపించిన విషయం దృష్టిలో ఉంచుకొని తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మెజార్టీ విద్యార్థులకు అన్నంలో పురుగులు వచ్చినట్లుగా ఆరోపణలు మాత్రము చేయలేదని. కేవలం ఇద్దరు ముగ్గురు విద్యార్థులు మాత్రమే ఈ విషయాన్ని ప్రధానంగా ఆరోపిస్తున్నట్లుగా చెప్పారు. ఏదేమైనా ఈ ఆరోపణలపై దృష్టి సారిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఎప్పుడైనా హాస్టల్లో ఆకస్మికంగా తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఐటీడీఏ పీవో దృష్టికి సైతం తీసుకెళ్తామని అధికారి చెప్పారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షుడిని పరామర్శించిన నాయకులు



**బోథ్, మన చౌరాస్తా :** అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా.నరేష్ జాదవ్ గురువారం బోథ్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి సోదరుడు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. దీంతో ఈ విషయాన్ని తెలుసున్న మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులైన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ ,పట్టణ అధ్యక్షుడు సల్ల రవి, ఓటర్కార్ రాజశేఖర్, గడ్డం సురేందర్ లు పరామర్శించినట్లుగా తెలిపారు. అలాగే మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని మనోధైర్యంతో ఉండి ముందుకు సాగాలని తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించినట్లుగా పేర్కొన్నారు.

# ఎల్లమ్మ సినిమా చేయడం లేదు

సౌత్ ఇండియన్ స్టార్ నటి కీర్తి సురేష్ చాలాకాలం తర్వాత మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆమె చివరిగా నటించిన పెద్ద తెలుగు సినిమా మెగాస్టార్ చిరంజీవితో చేసిన 'భోళా శంకర్'. ఆ తర్వాత 2025లో సుహాస్‌తో చేసిన ఉప్పు కప్పరంబు విడుదలైనప్పటికీ, ఆ చిత్రం వచ్చిన సంగతే చాలా మందికి తెలియకుండా పోయింది. అవకాశాలు తగ్గాయా? లేక ఆమెకే ఆసక్తి తగ్గిందా? అనేది స్పష్టంగా తెలియకపోయినా, కీర్తి సురేష్ కొంతకాలంగా తెలుగు సినిమాల్లో కనిపించలేదు. దాదాపు విరామం తర్వాత కీర్తి సురేష్ నటిస్తున్న తాజా చిత్రం 'రివాల్వర్ రీటా'. దర్శకుడు చంద్రు రూపొందించిన ఈ లేడీ ఓరియెంటెడ్ మూవీ తెలుగులో కూడా విడుదల కానుంది. డైరెక్ట్ తెలుగు సినిమాతో కాకుండా, డబ్బింగ్ వెర్షన్‌తో తెలుగువారిని ఆకట్టుకోవడానికి కీర్తి సిద్ధమవుతోంది. తాజాగా రివాల్వర్ రీటా ప్రమోషన్ కోసం తెలుగులో ప్రెస్ మీట్ నిర్వహించారు మేకర్స్. ఈ సందర్భంలో సినిమా వివరాలతో పాటు రాబోయే ప్రాజెక్టుల గురించి కూడా కీర్తి సురేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఒక రిపోర్టర్ చాలా కాలంగా ప్రచారంలో ఉన్న 'ఎల్లమ్మ' సినిమా గురించి ప్రశ్నించాడు. 'ఎల్లమ్మ సినిమాలో హీరోయిన్‌గా మీరు నటిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయం నిజమేనా? అని అడిగాడు. దీనికి కీర్తి స్పష్టంగా స్పందిస్తూ లేదు… నేను 'ఎల్లమ్మ' సినిమా చేయడం లేదని స్పష్టం చేసింది. 'ఎల్లమ్మ' చిత్రానికి కేవలం హీరోయిన్ ఎంపికలోనే కాదు, హీరో విషయంలో కూడా ఇప్పటివరకు స్పష్టత రాలేదు. నాని, శర్వానంద్, నితిన్, బెల్లంకొండ శ్రీనివాస్ వంటి పలువురు నటుల పేర్లు వినిపించగా, తాజాగా సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ పేరు కూడా చర్చలోకి వచ్చింది. అయినప్పటికీ, ఈ ప్రాజెక్ట్‌లో నిజంగా ఎవరు హీరోగా నటిస్తారు, ఎవరు హీరోయిన్‌గా ఉంటారు అన్నది ఇంకా తెలియరాలేదు. హీరోయిన్‌గా కీర్తి సురేష్ లేదన్న సంగతి మాత్రం స్పష్టమైంది. ఇక ఈ సినిమా ఎప్పుడు మొదలవుతుంది? నటీనటుల అధికారిక జాబితా ఎప్పుడెప్పుడు బయటకు వస్తుంది? అనేదానిపై మేకర్స్ నుంచి ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

